క్లుప్తంగా

చింతలపూడి ఎమ్మెల్యే అభ్యర్థి విజయరాజుకు అభినందనలు



చింతలపూడి వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి విజయరాజుతో జెడ్పీటీసీ లీలానవకాంతం

దెందులూరు: చింతలపూడి నియోజకవర్గం వైఎస్సార్‌సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి కే. విజయరాజును శనివారం జెడ్పీటీసీ నిట్టా లీలా నవకాంతం సత్కరించి అభినందించారు. జెడ్పీటీసీ స్వయాన చిన్నాన్న విజయరాజు, శనివారం ఎమ్మెల్యే అభ్యర్థిగా నామినేషన్ వేసిన సందర్భంగా ఆయన్ని మర్యాదపూర్వకంగా కలిసి అభినందించారు. పోతునూరు సర్పంచ్ బోదుల స్వరూప్ ఉన్నారు.

ఉచిత ఆయుర్వేద వైద్య శిబిరం



కొత్త ఉంగుటూరులో వైద్యశిబిరాన్ని ప్రారంభిస్తున్న డాక్టర్లు కె.శిరీష, నగేష్

ఉంగుటూరు: ఉంగుటూరు ప్రభుత్వ ఆయుర్వేద ఆసుపత్రి ఆధ్వర్యంలో కొత్త ఉంగుటూరులో ఉచిత ఆయుర్వేద వైద్యశిబిరం శనివారం నిర్వహించారు. గ్రామంలోని 150 మంది ఈ వైద్యశిబిరాన్ని ఉపయోగించుకున్నారు. ఉంగుటూరు ప్రభుత్వ ఆయుర్వేద వైద్యశాల మెడికల్ ఆఫీసర్ కస్తూరి శిరీష, దెందులూరు ప్రభుత్వ ఆయుర్వేద ఆసుపత్రి డాక్టర్ నగేష్ వైద్యసేవలు అందజేశారు. ఆసుపత్రి సిబ్బంది అంజాద్‌బేగ్, కృష్ణకుమారి సేవలు అందజేశారు.

లారీ ఢీకొని వ్యక్తికి తీవ్ర గాయాలు

పెదవేగి : అతివేగంగా వచ్చిన లారీ ఢీ కొడ్డడంతో మోటారు సైకిలిస్టుకు తీవ్రగాయాలయ్యాయని పెదవేగి ఎస్సై వి రాజేంద్రప్రసాద్ చెప్పారు. పోలీసులు వివరాలు ఇలా ఉన్నాయి. రామచంద్రపురం శివారు వలసపల్లి అడ్డ రోడ్డు నుంచి యంత్రపు శివ శనివారం మోటార్ సైకిల్‌పై విజయరాయి వెళ్తుండగా అతన్ని వెనుక నుంచి లారీ వేగంగా వచ్చి ఢీ కొట్టింది. తీవ్రగాయాలైన శివను అటుగా వెళ్తున్న ప్రయాణికులు ఏలూరు జిల్లా కేంద్ర ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ఈ ప్రమాదంలో బాధితుడికి కాలు విరిగింది. ఏలూరు ఆసుపత్రి నుంచి అందిన సమాచారం మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

వేగంగా ధాన్యం కొనుగోళ్లు



మల్కాపురం కల్లంలో రైతులతో మాట్లాడుతున్న డీఏఓ అబిబ్‌బాషా

ఏలూరు రూరల్ : రైతులు పండించిన పంట మొత్తాన్ని త్వరిగతిన కొనుగోలు చేయాలని జిల్లా వ్యవసాయశాఖ సంచాలకులు ఎస్‌కే అబిబ్ బాషా అన్నారు. శనివారం ఆయన ఏలూరు రూరల్ మండలం మల్కాపురంలో ధాన్యం సేకరణ, రైతు భరోసా కేంద్రంలో ధాన్యం నాణ్యత పరిశీలనా విధానాన్ని పరిశీలించారు. అనంతరం కల్లాల్లో రైతులను కలిసి దిగుబడి, నాణ్యత విషయాలపై మాట్లాడారు. ప్రభుత్వం సాగునీటి విడుదల, విత్తనాలు పంపిణీ, ఎరువులు సరఫరాపై పక్కా ప్రణాళికతో పని చేయడం వల్లే రైతులు ఆశించిన దిగుబడి సాధించారని అబిబ్‌బాషా చెప్పారు. జిల్లాలో ధాన్యం సేకరణ వేగవంతమైందన్నారు. రైతులు పండించిన ప్రతి గింజనూ ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని తెలిపారు. శివారు గ్రామాల్లో ధాన్యం సేకరించేందుకు అవసరమైన వాహనాలు అందుబాటులో ఉన్నాయన్నారు. బాషా వెంట సహాయ సంచాలకులు వై.సుబ్బారావు, ఏఓ ప్రవీణ్‌కుమార్, ఎంఏఓ జీవన సంధ్య, వీఏఏ వినోద్‌కుమార్ ఉన్నారు.

మాదేపల్లిలో వైఎస్సార్ సీపీ నాయకుల ప్రచారం

ఏలూరు రూరల్ : రానున్న ఎన్నికల్లో వైఎస్సార్ సీపీ విజయం ఖాయమని ఆ పార్టీ సీనియర్ నాయకుడు పీవీరావు అన్నారు. శనివారం ఏలూరు రూరల్ మండలం మాదేపల్లిలో వైఎస్సార్ సీపీ శ్రేణులు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా పీవీరావు మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఐదేళ్ల పాలనలో ప్రజలు అమ్మఒడి, వైఎస్సార్ ఆసరా, చేయూత, పింఛన్ తదితర సంక్షేమ పథకాలతో రూ.కోట్లు లబ్ధి పొందారని వివరించారు. రాష్ట్ర వ్యాప్తంగా ప్రజలు జగన్‌మోహన్‌రెడ్డికే సంపూర్ణ మద్దతు ప్రకటిస్తున్నారని చెప్పారు. సిద్ధం సభలే ఇందుకు ఉదాహరణ అని అన్నారు. ప్రతిపక్షాలు చెప్పే అసత్యాలను ప్రజలు నమ్మబోరని తెలిపారు. జగన్ మరోసారి సీఎం కావడం తథ్యమన్నారు. ప్రచారంలో పార్టీ గ్రామ అధ్యక్షుడు చైతన్య, సర్పంచ్ కొరపాటి శ్రీరామ్ ప్రభుదేవ్, ఉప సర్పంచ్ నరహరిశెట్టి రాధాకృష్ణ, జాలిపూడి సొసైటీ చైర్మన్ బొల్లిముంత రాము పాల్గొన్నారు.


గుడివాకలంక.. అభివృద్ధికి చిరునామా

- ఐదేళ్లలో రూ.4.53 కోట్లతో అభివృద్ధి
- తాగునీరు, డ్రెయినేజీ, రోడ్లు వంటి మౌలిక వసతుల కల్పన

ఏలూరు రూరల్: కొల్లేరు రాజకీయాలకు సెంటర్ ఆఫ్ ఎట్రాక్షన్ గుడివాకలంక. కొల్లేరు ప్రధాన గ్రామం గుడివాలంక అభివృద్ధికి చిరునామాగా మారింది. వైఎస్సార్‌సీపీ ఐదేళ్ల పాలనలో సుమారు రూ.4.53 కోట్ల నిధులతో గ్రామంలో మౌలిక వసతులు కల్పించారు. రోడ్లు, డ్రెయిన్లు, ఓవర్‌హెడ్ ట్యాంకు, ఇంటింటికీ తాగునీటి పైప్‌లైన్ తదితర సౌకర్యాలు కల్పించారు. రూ.40 లక్షలతో సచివాలయ భవనాన్ని నిర్మించారు. ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్యచౌదరి సహకారంలో సుమారు 15 ఎకరాల విస్తీర్ణంలో తాగునీటి చెరువు తవ్వారు. ఇక్కడి నుంచి నీటిని ట్యాంకులకు పంపింగ్ చేసేందుకు ఎంపీ నిధుల నుంచి రూ.20 లక్షలతో పైప్‌లైన్ ఏర్పాటు చేశారు. చెరువు చుట్టూ మండల నిధులు రూ.10 లక్షలతో కంచె నిర్మించారు. సుమారు రూ.2 కోట్లతో గ్రామంలో మండల పరిషత్, జెడ్పీ పాఠశాలలను అభివృద్ధి చేశారు.

విద్యుత్ సమస్యకు చెక్

లంకగ్రామాల ప్రజల విద్యుత్ సమస్య పరిష్కారానికి కొల్లేరులోని 10 గ్రామాలకు నిరంతర విద్యుత్ సరఫరా చేసేందుకు గుడివాకలంక పరిసరాల్లో రూ.4.50 కోట్లతో విద్యుత్ సబ్‌స్టేషన్ నిర్మించారు.



గుడివాకలంక గ్రామం



ఓవర్‌హెడ్ ట్యాంక్



అభివృద్ధి చేసిన మండల పరిషత్ స్కూల్



కొల్లేరు గ్రామాలకు వేసిన బీటీ రోడ్డు (ఫైల్)



గుడివాకలంక పరిసరాల్లో నిర్మించిన సబ్‌స్టేషన్

రూ.2 కోట్లతో పాఠశాల అభివృద్ధి



నాడు – నేడు నిధులు రూ.2 కోట్లతో ప్రభుత్వం మా ఊర్లో పాఠశాలలను అభివృద్ధి చేశారు. భవిష్యత్తులో కొల్లేరు గ్రామాల పిల్లలు అన్ని రంగాల్లో అవకాశాలు అందుకుని ఉన్నత స్థానాల్లో ఉండాలి. ప్రభుత్వం గతంలో ప్రకటించినట్టుగా త్వరలో మా గ్రామానికి జూనియర్ కళాశాల రావాల్సి ఉంది. సీఎం జగన్‌మోహన్‌రెడ్డిపై మాకు నమ్మకం ఉంది.

– జయమంగళ రామారావు, మాజీ ఎంపీపీ

గ్రామంలో మౌలిక వసతుల ఏర్పాటు



రాష్ట్ర ప్రభుత్వం రూ.కోట్లు ఖర్చు చేసి గ్రామంలో అభివృద్ధి పనులు పూర్తి చేసి మౌలిక వసతులు కల్పించింది. రోడ్లు, డ్రెయినేజీ, తాగునీటి పైప్‌లైన్ ప్రజలందరికీ అందుబాటులోకి వచ్చాయి. గత ప్రభుత్వంలో విద్యుత్ సమస్యతో అగచాట్లు పడ్డాం. ఇప్పుడు మా గ్రామ పరిసరాల్లో ప్రభుత్వం రూ.కోట్లు ఖర్చు చేసి సబ్‌స్టేషన్ ఏర్పాటు చేసింది. ఐదేళ్లలో మా గ్రామ ప్రజలు సంక్షేమ పథకాలు అందుకుని సంతోషంగా జీవిస్తున్నారు.

– ఘంటసాల రుక్మాంగధ మహరాజు, ఉపసర్పంచ్

ఉన్నత స్థితికి చేరుకునేందుకు చక్కగా చదువుకోవాలి



పోలసానిపల్లి-1 పాఠశాలలో కేక్ కట్ చేస్తున్న చిన్నారులు, టీచర్లు

భీమడోలు: ఉన్న స్థితి నుంచి ఉన్నత స్థితికి చేరుకునేందుకు ప్రతి విద్యార్థి చక్కగా చదువుకుని రాణించి తమ బంగారు భవిష్యత్తుకు పునాదులు వేసుకోవాలని పలువురు వక్తలు అన్నారు. పోలసానిపల్లి -1, భీమడోలు-.1 ప్రాథమిక పాఠశాలల్లో శనివారం ఆత్మీయ వీడ్కోలు కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. ఐదో తరగతి చదువు పూర్తి చేసుకుని ఆరో తరగతిలో చేరు విద్యార్థులకు కింది తరగతుల విద్యార్థులు ఆత్మీయ వీడ్కోలు పలికారు. దీనితో పాఠశాలలో సందడి వాతావరణం నెలకొంది. చిన్నారులు ప్రదర్శించిన నృత్య ప్రదర్శలను చూపరులను ఆకట్టుకున్నాయి. చిన్నారులతో కేక్ కట్ చేయించారు. ఈ కార్యక్రమాలకు హెచ్‌ఎంలు బాలిన సత్యనారాయణ, కె.తులసి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు మాట్లాడుతూ వేసవి సెలవులను చక్కగా సద్వినియోగం చేసుకోవాలని, సెల్‌ఫోన్లకు దూరంగా ఉండాలన్నారు. వేసవిలో గ్రంథాలయాల్లో నిర్వహించే వేసవి శిక్షణ తరగతులను ప్రతి ఒక్కరూ వినియోగించుకుని విజ్ఞాన వంతులు కావాలని పిలుపునిచ్చారు. అనంతరం పోలసానిపల్లి-1 విద్యార్థులకు ప్యాడ్లు, పెన్నులు తదితర అభ్యసనా సామగ్రిని బహూకరించారు. ఒకరినొకరు ఆప్యాయంగా పలకరించుకుని గ్రూప్ ఫొటోలు దిగారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఎం పీవీఆర్ మోహనరావు, టీచర్లు సీహెచ్ బీడీ కాటాక్ష్మి, ఎస్.జయశ్రీ, పంతుల లక్ష్మీనారాయణ, యోగేశ్వరీ, విద్యార్థులు పాల్గొన్నారు.

వైఎస్సార్ సీపీకి మళ్లీ అధికారం ఖాయం



భీమడోలు: ఎంఎంపురంలో వృద్ధ దంపతులను ఆప్యాయంగా పలకరిస్తున్న ఎమ్మెల్యే వాసుబాబు



భీమడోలు: ఎంఎంపురంలోలో మహిళలను ఓట్లు అభ్యర్థిస్తున్న ఎమ్మెల్యే పుప్పాల వాసుబాబు



నిడమర్రు: బావాయిపాలెంలో ప్రచారంలో పాల్గొన్న పుప్పాల కన్నబాబు, సంకు నాగశేషు, నాయకులు

- ఎమ్మెల్యే పుప్పాల వాసుబాబు
- ఎంఎంపురంలో ఎన్నికల ప్రచారం

భీమడోలు: పూళ్ల పంచాయతీ శివారు ఎంఎంపురంలో శనివారం సాయంత్రం మేము సిద్ధం.. మా బూత్ సిద్ధం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎన్నికల ప్రచారానికి హాజరైన ఉంగుటూరు ఎమ్మెల్యే పుప్పాల వాసుబాబుకు గ్రామస్తులు, వైఎస్సార్ సీపీ శ్రేణులు, మహిళలు ఘన స్వాగతం పలికారు. ఇంటింటికీ వెళ్లి వాసుబాబు ఓటర్లను ఆప్యాయంగా పలకరించి ఫ్యాన్ గుర్తుపై రెండు బటన్లు నొక్కాలని, రెండోసారి తనకు సేవ చేసే భాగ్యాన్ని అందించాలని ఓట్లు అభ్యర్థించారు. వృద్ధులు, అక్కా చెల్లెమ్మలతో పాటు అందరితో మమేకమై వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఎన్నికల ప్రచార రథంపై నుంచి ఆయన ప్రచారం చేసారు. వైఎస్సార్ సీపీ మళ్లీ అధికారంలోకి రావడం ఖాయమని ప్రజల సమస్యలన్నీ పరిష్కరిస్తానని అన్నారు. సంక్షేమం, అభివృద్ధి కొనసాగేందుకు వైఎస్సార్ సీపీకి ప్రజలంతా మద్దతు తెలిపి సీఎం జగన్‌మోహన్‌రెడ్డి మళ్లీ ముఖ్యమంత్రిని చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ దాయం సుజాత ప్రసాద్, డీసీసీబీ డైరెక్టర్ కందుల పాటి రాజీలు, ఎంపీపీ కనమాల రామయ్య, ఏఎంసీ చైర్మన్ ఇంజేటి నీలిమజూనియర్, మండల కన్వీనర్ రావిపాటి సత్యశ్రీనివాస్, రాష్ట్ర జాయింట్ కార్యదర్శి వగ్వాల అచ్యుత రామారావు, రాష్ట్ర ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ చెలికాని రాజబాబు, రాష్ట్ర కార్యదర్శి ముళ్లగిరి జాన్సన్, నియోజకవర్గ లీగల్‌సెల్ కన్వీనర్ ఆల్తి శ్రీనివాస్, ఎంపీటీసీలు గంటా శ్రీనివాసరావు, గొండు కృష్ణ చైతన్య, అంబటి దేవీ ప్రసాద్, ఆజామ్, దాసరి విజయభాను, ఆర్‌బీకేల చైర్మన్ పసుపులేటి సత్యనారాయణ, మండల ప్రధాన కార్యదర్శి రామకుర్తి నాగేశ్వరరావు, జిల్లా కార్యవర్గ సభ్యుడు తుమ్మగుంట రంగ, మండల యూత్ కన్వీనర్ మద్దుల రాజా, సర్పంచులు పాము సునీతామాన్‌సింగ్, ఏపూరి భానుదీపిక రాంబాబు, షేక్ రహీమాబేగం హసేనా, గుడివాడ నాగగౌతమి సీతారామాంజనేయులు, మానుకొండ నాగేశ్వరరావు, భలే రాంబాబు, వెజ్జు బాలాజీ, గుండుగొలను ఉపసర్పంచ్ ముదుండి సూర్యనారాయణరాజు, వార్డు సభ్యులు ఓగిరాల చంద్రం, నాయకులు పుప్పాల రమేష్, పుప్పాల చక్రధరరావు, పుప్పాల బుజ్జులు, బొల్లారపు పవన్, పెద్దిరెడ్డి నారాయణ మూర్తి, నల్లమిల్లి నాగరాజు, పొట్ల ఇశ్రాయేలు, తాడి సుబ్బిరెడ్డి, పెద్దిరెడ్డి భోగయ్య, పుప్పాల పరిపూర్ణ, పుప్పాల ఏసుబాబు, గంగుల గోవింద్, భలే ఏడుకొండలు, భలే శ్రీను తదితరులు పాల్గొన్నారు.

బావాయిపాలెంలో వైఎస్సార్ సీపీ ఇంటింటి ప్రచారం

నిడమర్రు: సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఐదేళ్లలో కొనసాగించిన సంక్షేమ, అభివృద్ధి పాలనకు ఓటుతో ప్రజలంతా మద్దతు తెలపాలని వైఎస్సార్ సీపీ నాయకులు అన్నారు. బావాయిపాలెం సచివాలయ పరిధిలో ఎమ్మెల్యే సోదరుడు, మండల బాధ్యుడు పుప్పాల కన్నబాబు ఆధ్వర్యంలో శనివారం ఫ్యాను గుర్తుకు ఓటు వేయాలని కోరుతూ ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా పుప్పాల కన్నబాబు మాట్లాడుతూ పేద ప్రజల సంక్షేమానికి మీ ఓటు ద్వారా మద్దతు తెలపాలని కోరారు. గ్రామ వైఎస్సార్ సీపీ బాధ్యుడు సంకు నాగశేషు మాట్లాడుతూ ఎటువంటి దళారులు లేకుండా నేరుగా సంక్షేమ పథకాల నగదును లబ్ధిదారుల ఖాతాల్లోకి జమ చేసి ముఖ్యమంత్రిగా జగనన్న చరిత్ర సృష్టించారన్నారు. అనంతరం ఇంటింటికీ వెళ్లి వైఎస్సార్ సీపీ శ్రేణులు చేపట్టిన అభివృద్ధి పనులు, సంక్షేమ పథకాల వివరాలు వెల్లడించి ఓట్లు అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ సంకు సత్యకుమార్, సర్పంచ్ ముత్యాల బాలాజీ , పార్టీ అధ్యక్షుడు నాగిశెట్టి సుబ్బయ్య, ఎంపీటీసీ ముత్యాల రామసుబ్బారావు, పుప్పాల శ్రీను, దారాబత్తుల సరయ్య, గొట్టుముక్కల విశ్వనాధరాజు, వడ్డి పెదకాపు, సంకు పద్మాకర్, బొబ్బిలి కిషోర్, వామిశెట్టి రాము, బొబ్బిలి శ్రీను, వాస రాజు, బొబ్బిలి సోమేశ్వర రావు, ముత్యాల భాస్కరరావు, టి. మేషక్, తాటిపాక దానియోలు, బత్తిన సత్యనారాయణ, గొర్రెల సింహాచలం, గొర్రెల రాంబాబు ఉన్నారు.

నేడు అబ్బయ్యచౌదరి ప్రచారం

పెదవేగి : సార్వత్రిక ఎన్నికల ప్రచారం మూడవ రోజు ఆరు గ్రామాల్లో నిర్వహించనున్నట్టు వైఎస్సార్ సీపీ మండల పార్టీ అధ్యక్షుడు జానంపేట బాబు చెప్పారు. ఆదివారం ఉదయం 7.30 గంటలకు పెదవేగి మండలం కె కన్నాపురం నుంచి ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్యచౌదరి ఎన్నికల ప్రచారం ప్రారంభిస్తారని, అనంతరం వేగివాడ, తాళ్ళగోకవరంలో ప్రచార అనంతరం మధ్యాహ్న భోజన విరామం తరువాత, సాయంత్రం 4 నుంచి రాత్రి 10 గంటల వరకు వేగివాడ, చక్రాయిగూడెం, సీతారామపురంలో ప్రచారం నిర్వహిస్తారని జానంపేట బాబు వివరించారు. పార్టీ శ్రేణులు పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

సంక్షేమం, అభివృద్ధికి సమాన ప్రాధాన్యత



పెదపాడు: వైఎస్సార్ సీపీలో చేరిన సుబ్బారావును ఆహ్వానిస్తున్న ఎమ్మెల్యే అబ్బయ్యచౌదరి



పెదపాడు: కొత్తూరులో అంబేడ్కర్ విగ్రహం వద్ద జోహార్లు అర్పిస్తున్న అబ్బయ్యచౌదరి

- ఆదర్శపాలనకు ఓటు వేయండి
- మహిళల ఆర్థిక స్వావలంబనకు సీఎం జగన్ కృషి
- ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్యచౌదరి

పెదపాడు: సీఎం జగన్‌మోహన్‌రెడ్డి నాయకత్వంలో వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం సంక్షేమం, అభివృద్ధికి సమాన ప్రాధాన్యత నిస్తూ కొనసాగించిన ఐదేళ్ల పాలనను చూసి ప్రజలంతా రాబోయే ఎన్నికల్లో ఓటు వేయాలని ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్యచౌదరి కోరారు. పెదపాడు మండలంలోని కొత్తూరు, తాళ్లగూడెం, జయపురం, కొత్తముప్పర్రు, పాతముప్పర్రు, వీరమ్మకుంట గ్రామాల్లో ఎమ్మెల్యే అబ్బయ్యచౌదరి శనివారం ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా అబ్బయ్యచౌదరికి కొత్తూరు గ్రామస్తులు పూలవర్షం కురిపించి ఘన స్వాగతం పలికారు. అబ్బయ్య చౌదరి రామాలయంలో పూజ చేసి అనంతరం సమీపంలోని అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రెండు ఓట్లు ఫ్యాను గుర్తుపై వేసి ఎమ్మెల్యేగా తనను, ఎంపీగా కారుమూరి సునీల్‌కుమార్ యాదవ్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు.మహిళల ఆర్థిక స్వావలంబనకు సీఎం జగన్ కృషి చేశారని, వైఎస్సార్ సీపీ అభ్యర్థులను ఆశీర్వదించి మళ్లీ సీఎం జగన్ నాయకత్వంలో ఆదర్శ పాలన కొనసాగేందుకు అందరూ ఆశీర్వదించాలని కొఠారు కోరారు. టీటీడీ బోర్డు మెంబరు నియోజకవర్గ పరిశీలకుడు నెరుసు నాగసత్యం, జెడ్పీ చైర్మన్ ఘంటా పద్మశ్రీ ప్రసాదరావు, రాష్ట్ర వడ్డి కార్పొరేషన్ చైర్మన్ ముంగర సంజీవకుమార్, ఏఎంసీ చైర్మన్ అప్పన ప్రసాద్, ఎంపీపీ బత్తుల రత్నకుమారి, పీవీ రావు, జిల్లా కార్యదర్శి ఆళ్ల సతీష్,, బీసీ సెల్ అధ్యక్షుడు, ఏలూరు నియోజకవర్గ పరిశీలకుడు ఘంటా ప్రసాదరావు, చింతలపూడి నియోజకవర్గ పరిశీలకుడు ముదుగురు సూర్యనారాయణ, పెదపాడు సొసైటీ అధ్యక్షుడు అక్కినేని రాజశేఖర్, గ్రామ సచివాలయాల మండల కన్వీనర్ అక్కినేని గోపి, కత్తుల రవికుమార్, కొత్తూరు సర్పంచ్ కడిమి పద్మావతి గోవిందరావు, తాళ్లగూడెంగూడెం సర్పంచ్ ఇళ్లారి బేబీ విజయ్‌కుమార్, ఎంపీటీసీ కర్రె అనీల్ కుమార్, కోట గోవర్ధన్, జయపురం సర్పంచ్ ఘంటసాల బేబీసరోజ, వీరమ్మకుంట సర్పంచ్ మరడాన సోమేశ్వరరావు(చినబాబు), సంబంగి శ్రావణ్ కుమార్, తేరా ఆనంద్, కొండే లాజరు, ఘంటసాల మోషే, బెజవాడ శేఖర్ పాల్గొన్నారు. గోగుంట వలంటీర్లు రాజీనామా పత్రాలను అబ్బయ్యచౌదరికి చూపించి తమ మద్దతు తెలిపారు.



పెదవేగి : నడిపల్లిలో మేము సిద్ధం- మా ఊరు సిద్ధం కార్యక్రమంలో పాల్గొన్న వైఎస్సార్‌సీపీ నేతలు

వైఎస్సార్ సీపీలో చేరిక

అలుగులగూడెంకు చెందిన కాకుర్ల సుబ్బారావు వైఎస్సార్ సీపీలో చేరారు. జెడ్పీటీసీ నిట్టానవలీలా కాంతం గంగరాజు ఆధ్వర్యంలో శనివారం కాకుర్ల సుబ్బారావుకు అబ్బయ్యచౌదరి పార్టీ కండువా వేసి సాదరంగా ఆహ్వానించారు. జెడ్పీ చైర్‌పర్సన్ ఘంటా పద్మశ్రీ ప్రసాద్, ఏఎంసీ చైర్మన్ అప్పన ప్రసాద్, వైఎస్సార్‌సీపీ దెందులూరు మండల అధ్యక్షుడు కామిరెడ్డి నాని, పోతునూరు సర్పంచ్, బోదుల స్వరూప్ తదితరులు సుబ్బారావును అభినందించారు.

సంక్షేమాభివృద్ధి పాలనకు అండగా నిలవాలి

పెదవేగి : వైఎస్సార్‌సీపీ అధికారంలోకి వచ్చిన నాటి నుంచి దెందులూరు నియోజకవర్గంలో అభివృద్ధి, సంక్షేమాన్ని పరుగులు పెట్టించిన ఎమ్మెల్యే కొఠారు అబ్బయ్యచౌదరికి ప్రజలు అండగా నిలవాలని వైఎస్సార్ సీపీ ఎస్సీ సెల్ నాయకులు యు చంద్రమౌళి అన్నారు. శనివారం రాత్రి నడిపల్లి గ్రామం కొత్తూరు ఎస్సీ కాలనీలో మేము సిద్ధం-మా ఊరు సిద్ధం కార్యక్రమంలో నాయకులు మాట్లాడుతూ సీఎం వైఎస్ జగన్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను విజయవంతంగా ప్రజలకు వద్దకు తీసుకెళ్లిన వలంటీర్లపై ప్రతిపక్షాలు విమర్శలు చేయడం దారుణమని అన్నారు. వలంటీర్ వ్యవస్థ పకడ్బందీగా పనిచేయడంతో కరోనా కాలంలో ప్రజలకు విశేషమైన సేవలందాయని తెలిపారు. సంక్షేమ పాలన కొనసాగేందుకు వైఎస్ జగన్ మళ్లీ సీఎం కావాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని వారన్నారు. ఎమ్మెల్యే అభ్యర్థి కొఠారు అబ్బయ్య చౌదరిని, ఎంపీ అభ్యర్థి కారుమూరి సునీల్‌కుమార్‌ను ఆశీర్వదించాలని ప్రజలను కోరారు. పెదవేగి మండల వైఎస్సార్ సీపీ పార్టీ ప్రధాన కార్యదర్శి జి స్టాలిన్, గ్రామ పార్టీ అధ్యక్షుడు ఉక్కుర్తి నాగేశ్వరరావు, సచివాలయ కన్వీనర్ వైఎస్సార్ సీపీ నాయకులు మద్దాల వాసుదేవరావు, మద్దాల గోపాలరావు, విజయరాజు, పెనుమనూరు గాంధీ, నక్క బాబు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.